




# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 208

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

బుధవారం 31 డిసెంబర్ 2025


## ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తాం

### –ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు సి హెచ్ ఆర్



**పొదిలి,కలంకౌంటర్ :** దౌర్జన్యం చేసిన ఎస్ ఐ పై శాఖాపరమైన చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా పొదిలి లో ఎస్ ఐ దౌర్జన్యానికి గురైన బాధిత కుటుంబాన్ని రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ పరామర్శించారు. సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చర్యలు తీసుకోని పక్షంలో ఆర్యవైశ్యులు చేసే ఆందోళనకు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం మద్దతు ఇచ్చిన ఆర్యవైశ్యులపై ఈ విధంగా దౌర్జన్యా లు జరగడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమం లో మహాసభ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కొప్పురావూరి రజినీ, ఆర్యవైశ్య అడ్వకేట్స్ అసోసియేషన్ కన్వీనర్ గంగిశెట్టి రాజేష్, మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోట హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు పవన్ కల్యాణ్ శంకుస్థాపన

● ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్ ● రూ. 20.77 కోట్ల అంచనా వ్యయంతో శంకరగుప్తం డ్రెయిన్ పనులకు శంకుస్థాపన ● క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్న డిప్యూటీ సీఎం



**అమరావతి,కలంకౌంటర్ :** కోనసీమ జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో మరో కీలక అడుగు పడింది. జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, కోనసీమ జిల్లా కలెక్టర్, జల వనరుల శాఖ అధికారులు, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, కోనసీమలోని కొబ్బరి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని రూ. 20.77 కోట్ల అంచనా వ్యయంతో శంకరగుప్తం డ్రెయిన్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించామని తెలిపారు. ప్రత్యేకంగా, రాజోలు పర్యటనలో 45 రోజుల్లో సమస్యను పూర్తి చేయాలని హామీ ఇచ్చినప్పటికీ, 35 రోజుల్లోపే ఈ డ్రెయిన్ సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపించింది. డ్రెయిన్ ఆధునికీకరణ ద్వారా జిల్లా అభివృద్ధిలో కొత్త దశ ప్రారంభంకానుంది. శంకరగుప్తంలోని వర్షకాల సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించడానికి ఇది దోహదపడనుంది.

## అసెంబ్లీ, మండలిలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను నియమించిన కేసీఆర్

● అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా హరీష్ రావు, సబిత, తలసాని ● శాసనమండలి ఉపనేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ● మండలి విప్‌గా దేశపతి శ్రీనివాస్‌కు బాధ్యతలు ● అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ కేసీఆర్ కీలక నిర్ణయం



**తెలంగాణ, కలంకౌంటర్ :** తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ మరియు శాసన మండలిలో పార్టీ తరపున వ్యవహరించాల్సిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను ఖరారు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా పార్టీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను కేసీఆర్ నియమించారు. అలాగే, శాసన మండలిలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలకు బాధ్యతలు అప్పగించారు. మండలిలో పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్‌ను ఎంపిక చేశారు. సోమ వారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో, ఉభయ సభల్లో పార్టీ వ్యూహాన్ని సమర్ధవంతంగా అమలు చేసేందుకు కేసీఆర్ ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## ఎమ్మెల్యే విరూపాక్షిని పరామర్శించిన జగన్

● రెండు మోకాళ్లకు శస్త్రచికిత్స చేయించుకున్న విరూపాక్షి ● విరూపాక్షికి ఫోన్ చేసి పరామర్శించిన జగన్ ● త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన వైసీపీ అధినేత

**అమరావతి,కలంకౌంటర్ :** కర్నూలు జిల్లా ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని వైసీపీ అధినేత జగన్ సోమవారం నాడు పరామర్శించారు. హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో విరూపాక్షి రెండు మోకాళ్లకు శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ క్రమంలో, ఆయనకు



జగన్ ఫోన్ చేసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు.







# మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గా రాజా




**తూ. గో. జిల్లా,కలంకౌంటర్ :** తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండల ఆర్య వైశ్య అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్ట్ అప్పన రాజా ను ఏకగ్రీవంగా ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు సింహాద్రి జనార్ధన్ రావు, తాళ్లపూడి మండల ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షులు గోకవరపు బాబులు సంయుక్తన్గా ప్రకటించారు. ఇటీవల కాలంలో పదవీకాలం పూర్తి అయిన నేపథ్యం లోను ఆర్యవైశ్య సంఘాల నూతన కమిటీలు కు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు బాబులు ఇంట్లో జరిగిన సమావేశం లో కమిటీని ప్రకటించారు. ఇటీవల తాళ్లపూడి గ్రామ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా యాండపల్లి శేఖర్ కార్యవర్గం నియమించగా, తాజాగా తాళ్లపూడి మండల ఆర్య వైశ్య సంఘ నియామకం పై జనార్ధన్ రావు దృష్టి పెట్టారు. ప్రతి గ్రామం లో సమర్ధత, ఇష్టత ఉన్న వారిని కమిటీ లో చేర్చి నూతన కమిటీ ఎన్నిక చేసినట్లు జనార్ధన్ తెలిపారు. తాళ్లపూడి మండల ఆర్య వైశ్య గౌరవ అధ్యక్షులు సింహాద్రి జనార్ధన్ రావు సూచనలతో, అధ్యక్షులు గా అప్పన రాజా, ఉపాధ్యక్షులు గా కొండూరి ప్రసాద్, మండా శ్రీనివాస రావు, కొత్త చినబాబు కార్యదర్శి గా గోకవరపు మాణిక్యం సహా కార్య దర్శులు గా కొత్త నాని, కోశాధికారి గా కొల్లేపర అయ్యప్ప మరికొంత మంది కార్యవర్గ సభ్యులు గా ఎన్నిక అయ్యారు. త్వరలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. జనార్ధన్ రావు ఏర్పాటు చేసిన నూతన కమిటీ లో తమకు ప్రాతి నిధ్యం కల్పించటం పట్ల ధన్యవాదాలు తెలిపారు. సమావేశం లో రైస్మిల్లర్ల జిల్లా సంఘ సహ కార్యదర్శి కొండూరి సుధాకర్, గోకవరపు సూరిబాబు, కొండూరు ప్రసాద్, అప్పన చంద్ర గుప్తా, గోకవరపు మాణిక్యం, తదితరులు పాల్గోన్నారు

# సారస్ మస్కట్ విడుదల

● గుంటూరులో జనవరి 6 నుండి 18 వరకు సారస్ ● సారస్ మస్కట్ గా గుంటూరు “మిరపకాయ” (చిల్లీ) ● జాతీయ స్థాయి కార్యక్రమం కింద సారస్ ● విమెన్ ఫ్రెండ్లీ, ఎకో ఫ్రెండ్లీ వేదికలు



**గుంటూరు,కలంకౌంటర్ :** సారస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) మస్కట్ ను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విడుదల చేశారు. సారస్ ను రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సౌజన్యంతో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్వహిస్తోంది. గుంటూరు మిరపకు ప్రసిద్ధి చెందడంతో “మిరప కాయ” నే మస్కట్ గా ఎంపిక చేసి రూపొందించారు. సారస్ ప్రదర్శన జనవరి 6వ తేదీ నుండి 18వ తేదీ వరకు గుంటూరులో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు పట్టణంలో నర్సరావుపేట రహదారిలో రెడ్డి కళాశాల ఎదురుగా ఉన్న స్థలంలో ప్రదర్శన శాలల ఏర్పాటు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా జాతీయ స్థాయి సారస్ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు ఉచిత ప్రవేశం, పార్కింగ్ సదుపాయం ఉందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ఆయా రాష్ట్రాల సంస్కృతులను ప్రతిబింబించే చేనేతలు, హస్తకళలు, ఇతర సామగ్రిని ప్రదర్శించడం, విక్రయించడం జరుగుతుందని తెలిపారు. మినీ భారత సాంస్కృతిక, కళా సమ్మేళనంను తలపిస్తుందని చెప్పారు. ఆరు వందల మందికి పైగా చేనేత, హస్త కళాకారులు, సాంస్కృతిక కళాకారులు వస్తున్నారని, 250కు పైగా ప్రదర్శన శాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. హ్యాండ్లూమ్స్, హ్యాండిక్రాఫ్ట్స్, చీరలు, షాల్స్, కార్పెట్లు, బెడ్ షీట్ లు, వెదురు, లోహ, గాజు ఉత్పత్తులు, సాంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, ఆభరణాలు, గృహ అలంకరణ వస్తువులు, ఆహార పదార్థాలు వంటి ఉత్పత్తులు ప్రదర్శన, విక్రయం జరుగుతుందన్నారు. ఈ మినీ భారత సమ్మేళనంలో గుంటూరు సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక విశేషాలు తెలియజేసి జిల్లా విశిష్టతను చాటిచెప్పుటకు వేదికగా మలచాలని పిలుపునిచ్చారు. దేశం నలుమూలల నుండి స్వయం సహాయక సంఘాల సభ్యులు, కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నందున వారి సురక్షిత, భద్రత మన బాధ్యత అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను గుంటూరు గౌరవం, అభిమానం వారు చూరగోనలని పిలుపునిచ్చారు. స్వయం సహాయక సంఘాలు తయారు చేసే పర్యావరణ హిత సామాగ్రిని వినియోగిస్తూ ప్లాస్టిక్ నిషేధిత జోన్ గా, స్వచ్ఛతకు శ్రీకారం చుట్టే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది ఆర్థిక అవసరాలను తీర్చేందుకే కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ - జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్





**విజయనగరం,కలంకౌంటర్ :** విజయనగరం జిల్లా పోలీసు ఉద్యోగుల కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వ సభ్యుల సమావేశం జిల్లా పోలీసు కార్యాలయంలో విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా వారి ఆర్థిక అవసరాలను తీర్చుకొనేందుకుగాను జిల్లా పోలీసు ఉద్యోగుల క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేయబడిందన్నారు. తక్కువ వడ్డీతో కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా రుణాలను పొందే పోలీసు ఉద్యోగులు తమ పిల్లల చదువులు, వివాహాలు, గృహ నిర్మాణాలు, రిపేర్లు, అత్యవసర వైద్య ఖర్చులు మరియు ఇతర ఆర్థిక అవసరాలను తీర్చుకోగలు గుతున్నారన్నారు. ఈ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా 2024-25 సంవత్సరంకు వచ్చిన ఆదాయ, వ్యయాలను, పోలీసు సంక్షేమానికి తీసుకున్న చర్యలను సొసైటీ సభ్యులకు వివరించామన్నారు. ఈ సొసైటీ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి షేర్ కేపిటల్ పై 6 శాతం డివిడెంట్లు, థ్రిఫ్ట్ డిపాజిట్స్ పై 3 శాతం వడ్డీని త్వరలో సభ్యుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు. పోలీసు ఉద్యోగులు తీసుకున్న సభ్యత్వం, సర్వీసు ఆధారంగా ఇప్పటికే రూ. 3 లక్షల నుండి 5 లక్షలను వ్యక్తిగత రుణాలుగా, ఆడపిల్ల పెళ్లి నిమిత్తం 8 లక్షలు అందజేస్తున్నామన్నారు. సొసైటీ సభ్యుల పిల్లలకు పదో తరగతి మరియు ఇంటర్మీడియట్లో 90 % కంటే ఎక్కువ మార్కులు వచ్చిన పిల్లలకు మెరిట్ స్కాలర్షిప్ లను కూడా అందజేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మన జిల్లాలో నడుస్తున్న కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మిగతా జిల్లాలకి ఆదర్శంగాకోఉందన్నారు. త్వరలో జిల్లా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీకి కొత్త భవనం నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో సొసైటీని మరింత అభివృద్ధి, ప్రగతి పథం వైపు నడిపించేందుకు సభ్యుల నుండి సలహాలను, సూచనలను స్వీకరించినట్లుగా తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ డిఎస్పీ ఇ.కోటిరెడ్డి, ఎస్బి సిఐలు ఎ.వి.లీలారావు, ఎస్.విద్యాసాగర్, ఆర్ఐలు ఎన్. గోపాల నాయుడు, రమేష్, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది, కో-ఆపరేటివ్ సెక్రటరీ ఎం. నీలకంఠం నాయుడు, డైరెక్టర్లు కో-ఆపరేటివ్ సభ్యులు, పోలీసు కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ‘డి’ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టండి

● ఎస్ఎస్సి ఫలితాల్లో 100 శాతం లక్ష్యమే టార్గెట్ ● నున్న హైస్కూల్ ఆకస్మిక తనిఖీలో డీఈఓ చంద్రకళ



**విజయవాడ రూరల్,కలంకౌంటర్ :** రాబోయే ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఫలితాలు సాధించేందుకు ‘డి’ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) ఎల్ చంద్రకళ ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల హాజరును క్రమం తప్పకుండా ఉండేలా చూడటానికి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని ఆమె కోరారు. విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈఓ చంద్రకళ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల హాజరు పత్రాలను పరిశీలించి, ఇటీవల జరిగిన పరీక్షల్లో విద్యార్థులు సాధించిన మార్కులను సమీక్షించారు. పలు సబ్జెక్టుల్లో తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులతో సంబంధిత ఉపాధ్యాయుల సమక్షంలో ఆమె మాట్లాడారు. వారి తెలుగు భాషా ప్రావీణ్యాన్ని వ్యక్తిగతంగా అంచనా వేశారు. అనంతరం, చంద్రకళ సిబ్బందితో సమావేశం నిర్వహించి, రాబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల సన్నద్ధతపై అవసరమైన సూచనలు జారీ చేశారు. హరితహారంలో భాగంగా ఆమె పాఠశాల ఆవరణలో ఒక మొక్కను కూడా నాటారు. ఈ సందర్భంగా మాట్లాడిన డీఈఓ చంద్రకళ పాఠశాల నిర్వహణను అభినందించారు. అయితే, సుమారు 30 నుండి 50 మంది విద్యార్థులు తరచుగా పాఠశాలకు గైర్హాజరు కావడంపై ఆందోళన వ్యక్తం చేశారు. హాజరును మెరుగుపరచడానికి పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసి), పూర్వ విద్యార్థులు , ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలని ఆమె ఆదేశించారు. అవసరమైతే, ఉపాధ్యాయులు ప్రజా మద్దతుతో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి, వారు తిరిగి పాఠశాలకు వచ్చేలా చూడాలని ఆమె అన్నారు. గత సంవత్సరాల్లో పాఠశాల పనితీరు గురించి ప్రధానోపాధ్యాయుడు సూరపనేని రవి ప్రసాద్ను ఆమె అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, ఈ ఏడాది ఎస్ఎస్సి పరీక్షల్లో నున్న జెడ్పిహెచ్ఎస్ తప్పనిసరిగా 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆమె నొక్కి చెప్పారు. పాఠశాల అభివృద్ధికి ఉదారంగా విరాళాలు అందించిన దాతలు, పూర్వ విద్యార్థులను కూడా ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఫస్ట్ ఇన్ఛార్జ్ గోపీనాథ్, స్టాఫ్ సెక్రటరీ పి నాగేశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ జి కుమార్, పాత విద్యార్థుల సంఘం ప్రతినిధి నారెడ్ల సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన త్రీ డీ సూక్ష్మవస్తు ముద్రణ వర్క్ షాప్ ముగింపు




**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న 3డి మానియేటర్ ప్రింటింగ్ అనగా త్రీ డి సూక్ష్మ వస్తుముద్రణ వర్క్ షాప్ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది . హైదరాబాదులోని గ్లోసరి ప్రవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. శిక్షకులు హర్ష, శివమణి విద్యార్థులకు రెండు రోజులుగా పరిపూర్ణమైన శిక్షణ ఇచ్చారు . ప్రధానమంత్రి ఉచ్చతార్ శిక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా, ఉన్నత విద్య కమిషనర్ వారి ఉత్తర్వులను అనుసరించి విద్యార్థులకు నిర్దేశించబడిన నైపుణ్య శిక్షణలో భాగంగా ఈ శిక్షణ జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎస్. జగన్ మోహన రావు ఈ శిక్షణకు ముగింపు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండు రోజుల శిక్షణ విద్యార్థుల జీవితాలకి ఒక చుక్కనిగా ఉంటుందని, అంది వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత విద్య అవకాశాలు అందుకోవాలని కోరారు. శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు ఈ రెండు రోజుల శిక్షణ కంప్యూటర్ శాఖాధిపతి డాక్టర్ కె .సత్య రాజేష్ సారధ్యంలో జరిగింది .ఈ ముగింపు సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ బండి దేవ జయరాజు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఆర్ . హిమాలి నీ దేవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. జి.బి ఆనందకుమార్, సీనియర్ అధ్యాపకులు రామారావు, జోత్స్న, చలం ప్రసాద్, రత్న మొదలైన వారితో పాటు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు .

# కార్యకర్తలే నా కుటుంబం,వారి కష్టంతోనే ఈ స్థాయికి వచ్చా - ఎమ్మెల్యే ఇంటూరి

● ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యత నాది ● సమస్య వస్తే చిన్న మెసేజ్ చేయండి - వెంటనే స్పందిస్తా
● నాయకత్వ లక్షణాలను పెంచుకొని పార్టీని మరింత బలపరచండి ● స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలి




**కందుకూరు,కలంకౌంటర్ :** కార్యకర్తల కష్టంతోనే తాను ఎమ్మెల్యే స్థాయికి ఎదిగానని, ఆ విషయాన్ని తాను ఎప్పటికీ మరిచిపోనని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కష్ట కాలంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరినీ గుర్తుపెట్టుకుని వారికి అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా పార్టీకి సేవలందించిన నియోజకవర్గంలోని 80 మంది ఉత్తమ కార్యకర్తలకు మంగళవారం ఆయన ప్రశంస పత్రాలను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. వారందరినీ పేరుపేరునా అభినందించారు. టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు జరిగిన అనేక సంఘటనలను గుర్తు చేసుకున్నారు. తాను ఇంచార్జ్ గా వచ్చిన తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నానని, తనను ప్రతిష్ట పాలు చేసేందుకు ప్రయత్నాలు జరిగాయని అన్నారు. ఆ సందర్భంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తనకు అండగా నిలిచారని తెలిపారు. ప్రజలు కూడా తనపై విశ్వాసంతో, కందుకూరు చరిత్రలో ఎవరికీ ఇవ్వనంత మెజారిటీ ఇచ్చారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తనకు ముఖ్యమన్నారు. కార్యకర్తలు కేవలం కార్యకర్తలు గానే మిగిలిపోకుండా, నాయకత్వ లక్షణాలతో ముందుకు సాగితే, పదవులు వాటి అంతట అవే వెతుక్కుంటూ వస్తాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. ఉత్తమ కార్యకర్తలుగా ప్రశంసా పత్రాలు అందుకున్న వారంతా గత ఎన్నికల్లో, తర్వాత సోషల్ మీడియా ద్వారా పార్టీకి మంచి సేవలు అందించారని అన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు చిన్న మెసేజ్ చేసినా వెంటనే స్పందిస్తానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చూపాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అన్ని పంచాయతీలు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీ స్థానాలను అధికార ప్రభుత్వం కైవసం చేసుకునేలా కష్టపడాలని సూచించారు. తద్వారా 2029 ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, గుడ్లూరు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్ మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా వాసవి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు



**పెడన,కలంకౌంటర్ :** పవిత్ర ధనుర్మాసాన్ని పురస్కరించుకుని వైకుంఠ ఏకాదశి సందర్భంగా పెడన శ్రీ వాసవి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు ఈ సందర్భంగా ఉత్తర ద్వార మార్గాన శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు ఈ సందర్భంగా పెడన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న మంజులత దంపతులతో పాటు కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ చంద్రశేఖర్ దంపతులచే శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు18 రకముల ద్రవ్యములతో అభిషేకములను శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి మహిళా మండలి కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన సంయుక్త ఆధ్వర్యంలో కార్యవం- సభ్యులు గోవింద నామాలు విష్ణు సహస్రనామం భగవద్గీత తిరుప్పావై పారాయణలను అత్యంత భక్తిశ్రద్ధలతో చదివారు. వేకువ జాము నుండి అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న భక్తులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు తీర్థ ప్రసాదములు అందజేశారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా కార్యదర్శి జవ్వాజి నాగు సభ్యులు ఉదయగిరి గోపాల్ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు మామిడి సావిత్రి ప్రధాన కార్యదర్శి కొల్లూరి పద్మ కోశాధికారి కొమ్మూరి సుమన కే సి జి ఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన ప్రధాన కార్యదర్శి జవ్వాజి మాధవి కోశాధికారి తమ్మన అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది, ప్రజల తీరు మారాలి

● ఆరోగ్య భద్రత నవ సంవత్సరంలో సంకల్పం కావాలి
● వైద్య సిబ్బంది, రాష్ట్ర ప్రజలకు మంత్రి సత్యకుమార్ యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**అమరావతి,కలంకౌంటర్ :** సమగ్ర ప్రజారోగ్య భద్రత సాధనకు వైద్యులు, ఇతర సిబ్బంది తీరు మారాలని, దీంతో పాటు ప్రజల ఆచార వ్యవహారాలు, జీవనశైలిలో సమగ్ర మార్పు రావాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ దిశగా అందరూ నూతన సంవత్సరం సందర్భంగా సంకల్పం తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. వైద్య సిబ్బందికి, రాష్ట్ర ప్రజలకు మంత్రి నూతన శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రజల బాధ్యత..** ప్రజారోగ్య పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ఈ లక్ష్య సాధనకు ప్రజల పూర్తి భాగస్వామ్యం కీలకమని మంగళవారంనాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, నివాస ప్రాంతాల్లో పారిశుధ్యం, ఆరోగ్యకరమైన జీవన విధానం పట్ల ప్రజలు శ్రద్ధ వహించాలని మంత్రి కోరారు. వేగంగా విస్తరిస్తున్న మధు-మేహం(బ్లడ్ షుగర్), రక్తపోటు(బ్లడ్ ప్రెషర్), క్యాన్సర్ వంటి అసంక్రమణ(నాన్ కమ్యునకబుల్ డిసీజెస్) వ్యాధులకు అరికట్టడానికి ప్రజల జీవన విధానంలో సమగ్ర మార్పుల అవసరాన్ని మంత్రి నొక్కివక్కాణించారు. ఆరోగ్యకరమైన ఆహారం, నిత్య వ్యాయామం, యోగా మరియు ధ్యానం ప్రక్రియల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణపై ప్రజలు దృష్టి పెట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా మచిలీపట్నంలోని వివిధ దేవాలయాలలో ఉత్తర ద్వార దర్శనం ద్వారా వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. బచ్చుపేటలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ఈరోజు వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారికి ఉత్తరద్వార దర్శనం ఏర్పాటు చేసి భక్తులకు స్వామివారి దర్శనాన్ని కలగజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ముక్తేవి శశికాంత్ స్వామివారికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులతో జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ, పదవ కోర్టు ఏ డీజే బాబు నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి దేవుని దర్శనం చేసుకొని పూజల్లో పాల్గొన్నారు. మచిలీపట్నం మెయిన్ రోడ్ ఏం చేస్తున్న భద్రాద్రి రామాలయ దేవస్థానం నందు వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారి ఉత్తరద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అలంకరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్యనిర్వాన అధికారి వై శిరీష,కే శ్రీనివాసరావు ఇన్స్పెక్టర్, కార్పొరేషన్ మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అర్చకులు గరిమెళ్ళ రామానుజ శ్రీకారచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మచిలీపట్నం మెయిన్ రోడ్ లోని శ్రీ రంగనాయక స్వామి దేవస్థానం నందు ఈరోజు వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారిని ప్రత్యేక అలంకరణలు పూజలు నిర్వహించి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం జరిగిన కోలాట ప్రదర్శనలో భక్తులు కోలాటాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి గొర్రెపాటి. గోపీచంద్, మోటమర్రి. వెంకట బాబా ప్రసాద్, లోగిశెట్టి.వెంకటస్వామి , వందలాదిమంది భక్తులు విచ్చేసి స్వామివారి ఉత్తర ద్వార దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.






# క్యాలండర్ ఆవిష్కరించిన సేవా యోధుడు



**ఉయ్యూరు,కలంకౌంటర్ :** ప్రముఖ పారిశ్రామిక వేత్త,సుధీర్ టింబర్ డిపో అధినేత,సేవా యోధుడు నూకల సాంబశివరావు తన కార్యాలయంలో కలం కౌంటర్ దినపత్రిక క్యాలండర్ ఆవిష్కరించారు.

# విష్ణు సహస్ర నామం





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని జోడు గుడుల దేవస్థానంలో విష్ణు సహస్రనామం జపిస్తున్న మహిళా భక్తులు

## ముక్కోటి వేడుకల్లో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ధనుర్మాసం సందర్భంగా మచిలీపట్నం మున్సిపల్ కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ధనుర్మాస పూజ మహోత్సవంలో పాల్గొన్న మచిలీపట్నం లిజనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు

## భక్తి శ్రద్ధలతో ముక్కోటి



**బంటుమిల్లి, కలంకౌంటర్ :** బంటుమిల్లి మండలంలో గ్రామ గ్రామాన ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వంటిమిల్లి మండలంలోని గ్రామాలలోని వైష్ణవాలయాల్లో ముక్కోటి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులు ఆ స్వామి వారిని దర్శించుకుని పునీతులయ్యారు దేవాలయాల్లో జరిగిన ప్రత్యేక పూజలు భక్తులు పాల్గొన్నారు. వంటిమిల్లి పట్టణంలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయము శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయము సంత మార్కెట్లోని రామాలయంలో ముక్కోటి సందర్భంగా భక్తులకు స్వామివారు ఉత్తర ద్వార దర్శనము కలగజేశారు




ఉయ్యూరు వేణుగోపాలస్వామి దేవస్థానం లో వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు వెంట్రప్రగడ వీరాంజనేయులు


-ఉయ్యూరు,కలంకౌంటర్ :


అరుణాచలంలో రూమ్స్

Estd.: 2016 ఓం శ్రీ అరుణాచలేశ్వరాయ నమః Regd. No. 56



శ్రీ అరుణాచలేశ్వర స్వామి



ఆర్యవైశ్య వాసవీ నిత్య అన్నదాన సత్రం ట్రస్ట్

SRI ARUNACHALESWARA SWAMY ARYA VYSYA VASAVI NITHYA ANNADANA SATHRAM TRUST

మా బ్రాంచిలు : తిరుచానూరు, వారణాసి

కొత్త నెం. 19,20 పాత నెం. 32, 33, 9వ స్ట్రీట్, మరియమ్మకోవెల వీధి, చిన్నమరియమ్మ అలయం ఎదురుగా, మనలూర్‌పేట రోడ్, తిరువణ్ణామలై - 606603

Office Cell : 9493482811,9363259583, 8297482811, 9704863635

Scan for Location
NEW BUILDING


Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com